జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
బుధవారం | 19 | నవంబర్ | 2025 | పేజీలు : 5

## త్వరలో భద్రాద్రి కొత్తగూడెంకు సీఎం రాక

- కొత్తగూడెం లో మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ ప్రారంభోత్సవానికి రండి
- సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల ఆహ్వానం
- డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు



- పకడ్బందీ ఏర్పాట్లకు మంత్రి తుమ్మల ఆదేశాలు భద్రాద్రి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** కొత్తగూడెం జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన మన్మోహన్ సింగ్

మిగతా 2 లో...



## గూడూరు పాడు గ్రామ అభివృద్ధికి... రూ.8 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి...
- 3 విడతలలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు...

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం గూడూరు పాడు గ్రామంలో బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగిలేటి. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలో గూడూరుపాడు గ్రామ అభివృద్ధికి 8 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేశామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం రూరల్ మండలం గూడూరు పాడు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గూడూరు పాడు నుండి ఆకేరు వయా శ్మశానవాటిక వరకు కోటి 10 లక్షలతో, ఎం.వి. పాలెం – గూడూరు పాడు రోడ్డు నుండి గూడూరు పాడు చెరువు అలుగు వరకు 3 కోట్ల 30 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని తెలిపారు.గూడూరు పాడు నుండి గొర్లపాడు వరకు 2 కోట్ల 97 లక్షలతో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. గూడూరు పాడు గ్రామానికి అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం కోసం 35 లక్షలు, ఆరోగ్య ఉప కేంద్ర భవనానికి 21 లక్షల రూపాయలు, త్రాగు నీటి కోసం 7 లక్షల రూపాయలు మంజూరు చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం

మిగతా 2 లో...



## సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- మెరుగైన సేవలతో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించాలి
- ఆసుపత్రులకు అవసరమైన పరికరాలపై ప్రతిపాదనలు అందించాలి
- జిల్లా వైద్య అధికారులతో సాధారణ ప్రసవాల పెంపు,ఆసుపత్రుల పనితీరుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ నందు సాధారణ ప్రసవాల పెంపు,ఆసుపత్రుల పనితీరుపై అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి వైద్యాధికారులతో

మిగతా 2 లో...

## ప్రణాళికాబద్ధ సన్నద్ధతతో మెరుగైన ఫలితాలు
### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి.

- ప్రాక్టీస్ పరీక్షలు అధికంగా రాయడం వల్ల ఒత్తిడి దూరం.
- రెబ్బవరం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సంసిద్ధత పై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్



**వైరా ప్రతినిధి నవంబర్ 18 ప్రజా జ్యోతి :** పరీక్షలకు విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధమైతే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. వైరా మండలం రెబ్బవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి పదవ తరగతి గదిలో విద్యార్థులతో బోర్డు పరీక్షలకు

మిగతా 2 లో...

## వీర జవాన్ కుటుంబానికి ఉద్యోగ కల్పన

- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్.



**కారేపల్లి, నవంబర్ 18, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని సూర్య తండా గ్రామానికి చెందిన జవాన్ అనిల్ కుమార్ కాశ్మీర్ లో ఇటీవలి ప్రమాదంలో మరణించినాడు. ఆ ఆర్మీ జవాన్ కుటుంబాన్ని ఆదుకునేందుకు వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కీలక పాత్ర పోషించారు. మరణించిన సమయంలో ప్రభుత్వ పరంగా జవాన్ భార్య బానోత్ రేణుకకు ఉద్యోగం కల్పించాలన్న తమ హామీని నిలబెట్టుకుంటూ మంగళవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ తో స్వయంగా మాట్లాడి వెంటనే ప్రభుత్వపరంగా రావాల్సిన లావాదేవీలను వెంటనే ఇప్పించాలని వీర జవాన్ భార్యకు ఉద్యోగం ఇవ్వాలని కోరారు . ఈ సందర్భంగా వీర జవాన్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మాట్లాడుతూ సైనిక కుటుంబాలకు అండగా నిలిచి,బాధలో ఉన్న కుటుంబానికి ఉపాధి అవకాశాన్ని అందించడం ద్వారా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆపద్బాంధవుడని ఆపదలో ఉన్న ప్రతి కుటుంబాన్ని ఆదుకోవడంలో తనకు తానే సాటి అని విశేషంగా ప్రశంసలు అందుకుంటున్నారు.

## ప్రణాళికాబద్ధ సన్నద్ధతతో మెరుగైన ఫలితాలు



(మొదటి పేజీ తరువాయి...)

ఎలా సంసిద్ధం అవుతున్నారు అని అడిగి, ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు సులభంగా రాసేందుకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా చేయవలసిన కార్యాచరణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎవరెస్ట్ శిఖరం అధిరోహించే వీరులు సైతం చిన్న, చిన్న లక్ష్యాలను పెట్టుకుంటూ, వాటిని సాధించడం ద్వారా తుది లక్ష్యం చేరుకుంటారని, అదే విధంగా పదవ తరగతి విద్యార్థులు ఉన్న సమయం ప్రణాళిక ప్రకారం వినియోగించుకుంటే పరీక్షలలో మెరుగైన ఫలితాలు సాధించగలుగుతారని అన్నారు. పరీక్షల పట్ల ఎటువంటి ఒత్తిడి అవసరం లేదని, ప్రతి రోజు కొంత సమయం వాకింగ్, జాగింగ్ వంటి ఫిజికల్ యాక్టివిటీ చేయాలని అన్నారు. నిద్రాహారాలు మానేసి చదువు కోవాల్సిన అవసరం లేదని, ప్రతిరోజు కనీసం 7 నుంచి 8 గంటల పాటు బాగా నిద్ర పోవాలని, విద్యార్థులు మంచి ఆహారం తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, బయట జంక్ ఫుడ్ ఎట్టి పరిస్థితుల్లో తీసుకోవద్దని కలెక్టర్ సూచించారు. మనం ఎంత సమయం చదువుతున్నాం అనే దానికంటే ఎంత శ్రద్ధగా చదువుతున్నామనేది చాలా ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం తీసుకుంటూ పరీక్షలకు బాగా సన్నద్ధం కావాలని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ సూచించారు. పదవ తరగతి మెయిన్ పరీక్షల కంటే ముందు వీలైనంత మేర అధిక సంఖ్యలో ప్రీ ఫైనల్ పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. పరీక్షలు అధికంగా రాయడం వల్ల తుది పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులభంగా రాయగలుగుతామని అన్నారు. మనం చదివిన దానికంటే రాసిన అంశాలు అధికంగా గుర్తుండిపోతాయని కలెక్టర్ తెలిపారు. పెద్ద క్రీడాకారులు క్రీడా పోటీ రోజు మాత్రమే కాకుండా ముందు రోజులలో ఎలా ప్రాక్టీస్ చేస్తారో, విద్యార్థులు కూడా మెయిన్ పరీక్షలకు ముందు వీలైనంత మేరకు ప్రాక్టీస్ పరీక్షలు రాయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు ఏదో ఒక సబ్జెక్టు నుండి 4 నుంచి 5 పాఠ్యాంశాలకు సంబంధించిన పరీక్ష రాయాలని కలెక్టర్ సూచించారు. మనం ఏ సబ్జెక్టులో బలహీనంగా ఉన్నామో గమనించి, ఆ సబ్జెక్టులో మెరుగైన మార్కులు సాధించేందుకు ఉపాధ్యాయుల సహకారంతో ప్రణాళిక బద్ధంగా సన్నద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీవో దీక్షా రైనా, వైరా తహసీల్దారు శ్రీనివాసరావు, హెడ్ మాస్టర్, టీచర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలు పెరిగేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఆసుపత్రుల పనితీరు మెరుగుతోనే ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కలుగుతుందని అన్నారు. తిరుమలాయపాలెం, నేలకొండపల్లి ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని అన్నారు. ప్రతి ఆసుపత్రి పరిధిలో పి.హెచ్.సి.వైద్యాధికారులతో వెంటనే సమావేశం నిర్వహించాలని, ప్రతి ఏరియాలో ఆ నెల ఎన్ని ప్రసవాలు జరిగే అవకాశం ఉంటుందో వివరాలు మన దగ్గర అందుబాటులో ఉండాలని అన్నారు. ప్రజలు మన ఆసుపత్రి వైద్యం కోసం రావాలంటే మన పట్ల ఉన్న నమ్మకంతోనే మన పని తీరు తెలుస్తుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఎక్కువ ప్రసవాలు జరగాలని, ఆ దిశగా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. గైనకాలజిస్ట్ ల అవసరం మేరకు అవుట్ సోర్సింగ్ పద్దతిని ఇంటర్వ్యూ నిర్వహించి స్టాఫ్ ను నియమించుకోవాలని తెలిపారు. సాధారణ కాన్పులు, ప్రసూతి తర్వాత పుట్టిన పిల్లలకు వచ్చే సమస్యల పరిష్కారం కోసం అవసరమైన ఇతర పరికరాల స్థితిగతులపై నివేదిక సమర్పించాలని అన్నారు. ఆసుపత్రి నుంచి చేసిన రిఫరెన్స్ ఫాలో అప్ చేయాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల నుండి ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులకు రిఫర్ చేయడానికి వీలులేదని అన్నారు. పెండింగ్ ఉన్న ఆస్పత్రి భవన నిర్మాణ పనులు పూర్తి చేసి, కావలసిన వైద్యపరికరాలు, మౌలిక సదుపాయాలు ఏర్పరచుకొని ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు పాడు గ్రామ అభివృద్ధికి... రూ.8 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు....

(మొదటి పేజీ తరువాయి...)


ఏర్పడిన తర్వాత గూడూరు పాడు గ్రామానికి 8 కోట్ల 50 లక్షలు అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు కోల్డ్ స్టోరేజ్ రోడ్డు మార్గం మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. పేదలకు ఇచ్చిన ప్రతి మాట నెరవేర్చేందుకు ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఉగాది నుంచి పేదలకు సన్న బియ్యం సరఫరా, రాష్ట్ర వ్యాప్తంగా 16 లక్షల నిరుపేదలకు రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. గత పాలకులకు పేదలకు ఇండ్లు అందించాలనే ఆలోచన రాలేదని , ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో నాలుగున్నర లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, గూడూరు పాడు గ్రామంలో 17 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని మంత్రి తెలిపారు. రాబోయే మూడు విడత లలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు తప్పనిసరిగా మంజూరు చేస్తామని అన్నారు. పిల్లలకు మంచి విద్య అందించాలనే లక్ష్యంతో గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు. రైతును రాజు చేసే కార్యక్రమంలో రైతు భరోసా కార్యక్రమాన్ని అమలు చేస్తూ 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయలు బ్యాంకు ఖాతాలలో జమ చేసామని అన్నారు. సన్నవడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. పేదల సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ నరసింహా రావు, ఎంపీడీఓ, ఆర్ అండ్ బి ఎస్ఈ, యాకోబు, ఆర్.డబ్ల్యు ఎస్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో భద్రాద్రి కొత్తగూడెంకు సీఎం రాక

(మొదటి పేజీ తరువాయి...)

ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆహ్వానించారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు అధికారికంగా ఆహ్వానించారు. సానుకూలంగా స్పందించిన సీఎం ఖచ్చితంగా జిల్లా పర్యటనకు వస్తానని పేర్కొన్నారు. డిసెంబర్ మొదటి వారంలో పర్యటన ఖరారు. మంత్రి తుమ్మల ఆహ్వానం మేరకు సీఎం రేవంత్ స్పందిస్తూ డిసెంబర్ 1 నుండి 8 వరకు ఏ తేదీనైనా కార్యక్రమాన్ని చేపట్టొచ్చు. అనుకూలమైన రోజు నిర్ణయించుకుని తెలియజేస్తానని సూచించారు. దీంతో ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి జిల్లా పర్యటన ఖరారైంది. ప్రారంభోత్సవానికి సిద్ధం కావాలని ఆదేశం సీఎం రానున్న విషయం ఖరారైన వెంటనే మంత్రి తుమ్మల, విద్య శాఖ సెక్రటరీ శ్రీధర్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికారులు, సంబంధిత శాఖలకు తక్షణమే కీలక ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమ వేదిక, స్టేజ్, లేఅవుట్ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. రోడ్డు, వసతులు, పార్కింగ్, రాకపోకలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, భద్రత విషయాల్లో లోపాలు లేకుండా పోలీసు శాఖతో సమన్వయంతో పని చేయాలన్నారు. అతిథుల నిర్వహణ, వసతి, మీడియా సెంటర్ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి తుమ్మల సూచించారు. విశ్వవిద్యాలయ భవనాలు, ల్యాబ్ లు, మౌలిక వసతుల పరిశీలనకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. దేశానికే ప్రత్యేక గుర్తింపునిచ్చే వర్సిటీ కొత్తగూడెం మైనింగ్ విశ్వవిద్యాలయం దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మక సంస్థగా మారనుందని మంత్రి తుమ్మల తెలిపారు. 300 ఎకరాల్లో నిర్మించిన ఈ వర్సిటీ, ఇప్పటికే ఆధ్యునిక ల్యాబ్ లు, పరిశోధన కేంద్రాలు, అంతర్జాతీయ ప్రమాణాల విద్యా వసతులతో నిర్మించారు. మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుతో తెలంగాణ విద్యా రంగం జాతీయస్థాయిలో కొత్త గుర్తింపు పొందనుందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మంత్రి తుమ్మల కృషితోనే సాధ్యమైన ప్రాజెక్ట్ మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా అప్ గ్రేడ్ చేయడం, దానికి భారత మాజీ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ పేరును నిర్ణయించడం మంత్రి తుమ్మల నిరంతర కృషి వల్లే సాధ్యమయ్యాయని అధికార వర్గాలు పేర్కొన్నాయి. జిల్లా అభివృద్ధికి తనదైన శైలిలో పని చేస్తున్న తుమ్మల కృషికి ప్రజలు, విద్యారంగ నిపుణులు అభినందనలు తెలియజేస్తున్నారు. యువతకు ఉపాధి, జిల్లాకు అభివృద్ధి. వర్సిటీ ప్రారంభోత్సవం నేపథ్యంలో వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు, యువతకు పరిశోధనా, ఉపాధి అవకాశాలు, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, పరిశోధన సంస్థలు రావడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. జిల్లాలో విద్య–పరిశ్రమల సమన్వయంతో ఉపాధి ఉద్యోగాలు లభిస్తాయని మంత్రి తుమ్మల పేర్కొన్నారు.

## తెలంగాణ సారస్వత పరిషత్తుకు ఆవుల పోతురాజుకు ఆహ్వానం



**సత్తుపల్లి నవంబర్18(ప్రజాజ్యోతి)** ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి, నాన్నే నాహీరో పుస్తక రచయిత ఆవుల పోతురాజుకు హైదరాబాదు తెలంగాణ సారస్వత పరిషత్తు నుండి ఆహ్వానం అందింది. ఈ వివరాలను గార్లపాటి–బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు, తెలుగు ఉపాధ్యాయిని ఎం.రమాదేవి వెంకటాచార్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈనెల (నవంబర్) 23వ తేదీన హైదరాబాదు లోని సారస్వత పరిషత్తులో కోడూరి శాంతమ్మ స్మారక బాలల సాంస్కృతికోత్సవం నిర్వహిస్తున్నారు. సారస్వత పరిషత్తు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, డాక్టర్ జె.చెన్నయ్యల ఆధ్వర్యంలో జరిగే ఈ సాంస్కృతిక ఉత్సవంలో డాక్టర్ వాడ్రేవు చిన వీరభద్రుడు, పద్మభూషణ్ డాక్టర్ కెవీ.వరప్ర సాదరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు కెవీ.రమణాచారి తదితరులు అతిథులుగా పాల్గొంటున్నారు. ఈ బాలల సాంస్కృతికోత్సవానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది మంది బాలలను అతిథులుగా ఆహ్వా నించారు. సత్తుపల్లి నుండి బాల అతిథిగా పాల్గొనాలని ఆవుల పోతురాజు పేరును ఆహ్వాన పత్రంలో ప్రచు రించారు. తాను రాసిన కథల పుస్తకం నాన్నే నాహీరో పుస్తక నేపథ్యాన్ని వివరిస్తూ సదస్సులో ఆవుల పోతురాజు ప్రసంగిస్తారు. నన్ను బాలల సాంస్కృతికోత్సవంలో పాల్గొనాలని కోరుతూ సారస్వత పరిషత్తు వారు పంపిన ఆహ్వానం అందింది. ఇది నాకు లభించిన గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. బాల అతిథిగా ఈ సదస్సులో మన సత్తుపల్లి ప్రాంతం నుండి పాల్గొంటున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు.

## అయ్యప్ప స్వామి దీవెనలు అందరిపై ఉండాలి

### - డాక్టర్ దయానంద్

**సత్తుపల్లి నవంబర్18(ప్రజాజ్యోతి)** అయ్యప్ప మాలలు ధరించిన దీక్షపరులు 40 రోజులు దీక్ష చేసి, మంగళవారం పట్టణ శివారులోని మెట్ట ఆంజనేయస్వామి ఆలయంలో విరివాడ భూషణం, అజయ్ లు ఇరుముడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప మాలలు ధరించి 40 రోజులు కఠోర దీక్ష చేసి, ఈరోజు ఇరుముడి ఏర్పాటు చేసుకున్నందుకు అయ్యప్ప స్వామి, వారిని అభివృద్ధిలోనూ, వారు కోరుకున్న కోరికలను తీర్చాలని మనస్ఫూర్తిగా వేడుకొన్నారు. ఈ ఇరుముడి కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, జక్కం పూడి కిషోర్, యూనిస్, రామప్పారావు, స్వాములు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, భక్తులు ఉన్నారు.



# రైతులు ధాన్యంను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలి

- ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్



**కారేపల్లి, నవంబర్ 18, ప్రజా జ్యోతి:** రైతులకు అందుబాటులో ఉండే విధంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని వరికి ప్రభుత్వ మద్దతు ధర తో పాటు అదనంగా ప్రతి క్వింటాకు రూ 500 రూపాయల బోనస్ ప్రభుత్వం చెల్లిస్తుందని ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని మాదారం గ్రామంలో ఐకెపి గ్రూప్ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీ ఓ ఎమ్.రవీంద్ర ప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ, సొసైటీ ల ద్వారా సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ధాన్యంలో తేమశాతం 17 కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలని, తూకం వేసి ఆన్లైన్ లో అప్లోడ్ కాగానే 24 గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమచేస్తారని తెలిపారు. ఎ గ్రేడ్ మద్దతు ధర 2389 రూపాయలు, సన్నరకం ధాన్యంకు అదనంగా బోనస్ 500 రూపాయలు ఇస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, ఏపిఎం పెదమర్తి వెంకటేశ్వర్లు సీసీలు నాగేంద్ర వీరస్వామి పంచాయతీ కార్యదర్శి వాసం విజయ్ కుమార్ ఏఈఓ చంద్రకళ డ్వాక్రా సభ్యులు టి. స్వరూప, భారతి,ఏ.శారద, కుర్ర శ్రీనివాసరావు, మాదారం మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్ నాయక్, ధారావత్ వినోద్ నాయక్, పాపిని సత్యనారాయణ, మంకెన్ని చిన్న సైదులు, భాగం వెంకట అప్పారావు, గుర్రం హనుమంతరావు, పాపినేని నాగేశ్వరరావు, తుమ్మోజు రామ్మూర్తి, వడ్డె పుల్లయ్య, గుర్రం నరసయ్య, కాసాని లక్ష్మీనారాయణ, బట్టు నరసయ్య, డి కోటి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

- కొమ్మినేని వెంకటేశ్వరరావు, పొన్నం కృష్ణయ్య



**తల్లాడ, నవంబర్ 18 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన పిన్ని హరీష్, నవ్య దంపతుల కుమార్తె ధన్వి దాక్షిత అన్నప్రాసన్న వేడుక మంగళవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు(కె.వి), పొన్నం కృష్ణయ్య హాజరై చిన్నారికి అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గోపాలపేట మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, టిడిపి నాయకులు కూచిపూడి వెంకటేశ్వరరావు, సిపిఎం నాయకులు పులి వెంకట నరసయ్య, సూదా హనుమంత రావు, యుగంధర్, కందుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం పట్టణ ఆరోగ్య విభాగంలో ఖాళీలు

- జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా డి రామారావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, ఖమ్మం, పట్టణ ఆరోగ్యవిభాగంలో ఖాళీలున్న పట్టణ ఆరోగ్య కేంద్రాల యూ పీ హెచ్ సి మెడికల్ ఆఫీసు (4) పోస్టుల ను ఆన్ లైన్ దరఖాస్తులు 26.08.2025 ఉ 10.30 గం. నుండి 30.08.2025 సా 5.00 గం. వరకు ఆహ్వానించినవి. సంబంధించబడిన ఫైల్ మెరిట్ లిస్ట్,అభ్యంతరాలపై నిర్ణీతంగా అందజేయవలసిన సర్టిఫికెట్లను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారీ కార్యాలయం, ఖమ్మం వద్ద అందజేయవలసినది.నేడు ఉదయం 10.30 గం!! నుండి తేది 21.11.2025 సాయంత్రం 05.00 గం!! వరకు సంబంధిత సర్టిఫికెట్లను ఫైనల్ లిస్ట్, ఇతర వివరములు కొరకు జిల్లా వెబ్ సైటు https khammam.telangana.gov.in లో ఉంటాయి, అభ్యర్థులు సంప్రదించగలరు.

## మల్సూర్ తండాలో అయ్యప్ప స్వాములు ఇరుముడి కార్యక్రమం

- గోపాలరావు గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**తల్లాడ, నవంబర్ 18 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని మల్సూర్ తండా గ్రామంలో అయ్యప్ప స్వాములు ఇరుముడి మహోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి గోపాలరావు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజలు చేస్తూ ఇరుముడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు బంధుమిత్రులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వాములు 40 రోజులు పాటు ప్రత్యేక దీక్షలు చేపట్టి ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గుగులోతు బిచ్చ, రామారావు, హరీష్, హనుమ, అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వానరానికి వైద్య పరీక్షలు చేయించిన కానిస్టేబుల్ తేజావత్ నరేష్



**తల్లాడ, నవంబర్ 18 (ప్రజా జ్యోతి ):** తల్లాడ పోలీస్ స్టేషన్ సమీపంలో వానరాలు గుంపుగా ఏర్పడి ఒకదానిపై మరొకటి దాడి చేసుకున్నాయి. ఈ ఘటనలో ఓ వానరానికి తీవ్ర గాయాలు కావటంతో రక్తం కారుతుంది. ఈ విషయాన్ని గమనించిన తల్లాడ పోలీస్ కానిస్టేబుల్ తేజావత్ నరేష్ వెంటనే గాయపడిన వానరానికి వైద్య పరీక్షలు చేయించారు. రెండు చేతులతో వానరాన్ని ఎత్తుకొని వైద్య పరీక్షలు చేయించారు. రక్తం బయటికి రాకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో పరికరాల ద్వారా చేతికి కట్టు గట్టి రక్తస్రావం జరగకుండా కాపాడారు. అనంతరం వానరానికి పండ్లు, ఫలాలు ఆయనే స్వయంగా తినిపించారు. దీంతో యధావిధిగా వానరం తన దారిన వెళ్ళిపోయింది. వానరానికి సపర్యాలు చేసిన కానిస్టేబుల్ నరేష్ ను పలువురు అభినందించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కారేపల్లి, నవంబర్ 18, ప్రజా జ్యోతి:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ ఏ రమేష్, ఏ డి ఏ తుమ్మల పెల్లి కరుణశ్రీ, ఎంపీ ఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ కోరారు. సింగరేణి మండల కేంద్రంలో మంగళవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధర రూపాయలు 2389 తో పాటు, సన్న రకాల వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని, రైతులు మధ్య దళారులకు ధాన్యాన్ని విక్రయించి నష్టపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద విక్రించుకొని మద్దతు ధర పొందాలని వారు సూచించారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ఐకెపి ఎపిఎం పెదమర్తి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా, మండల వ్యవసాయ శాఖ అధికారి బట్టు అశోక్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, తలారి చంద్రప్రకాష్, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, వెలుగు సిసి గోషియా బేగం, ఏ ఈ ఓ ప్రమీల, ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులు చీకుర్తి సుజాత, నాయిని కృష్ణవేణి స్వరూప, భయ్యా జయ పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన ఏడిఏ



**కారేపల్లి, నవంబర్ 18, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న ఎరువుల దుకాణాలను వైరా ఏడిఏ తుమ్మలపల్లి కరుణశ్రీ మంగళవారం తనిఖీలు నిర్వహించారు. దుకాణాలలోనే స్టాకు తో పాటు క్రయ, విక్రయించిన ఎరువులకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. రైతులు కోరిన నాణ్యమైన క్రిమిసంహారక మందులు, ఎరువులను అందజేయాలని ఆమె దుకాణ యజమానులకు సూచించారు. ప్రస్తుతం యూరియా రైతులకు అందుబాటులో ఉంచేందుకు లైసెన్స్ కలిగి ఉన్న ఎరువుల దుకాణదారులకు సరఫరా చేస్తున్నట్లు రైతులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలని ఆమె తెలిపారు.

## జిల్లాస్థాయి అండర్ 17 బాలికల ఖో ఖో ఛాంపియన్స్ గా మధిర మండల జట్టు



**మధిర ప్రజా జ్యోతి :** కల్లూరు జడ్.పీ.హెచ్.ఎస్ హైస్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన జిల్లాస్థాయి అండర్–17 బాలికల ఖో ఖో పోటీలలో కూడా మధిర మండల జట్టు అద్భుత ప్రతిభ కనబరచి జిల్లా ఛాంపియన్లుగా నిలిచింది. విజేత క్రీడాకారులకు ట్రోఫీని ఘనంగా ప్రదానం చేశారు. ఈ విజయానికి కోచ్, మేనేజర్లుగా కోటి, సైదులు, ప్రవీణ్, గార్లు కీలక పాత్ర పోషించారు. క్రీడాకారులు కష్టపడి విలువైన ప్రదర్శనతో మొదటి బహుమతిని సొంతం చేసుకున్నారు. ఎస్.జి.ఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీ మరియు మధిర మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ వై. చిన్ని సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు చైతన్య విజేత జట్టును అభినందిస్తూ, కొద్దిరోజుల క్రితం బాలుర జట్టు ఛాంపియన్స్ గా నిలవగా మంగళ వారం జరిగిన ఫైనల్ లో బాలికల జట్టు ఛాంపియన్స్ గా నిలిచారని విద్యార్థులు రాష్ట్ర స్థాయిలోనూ ఇలాంటి విజయాలు సాధిస్తారని తెలియజేశారు.

## శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి గుట్టపై ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం నగరంలో ని శ్రీ స్తంభాద్రి లక్ష్మి నరసింహస్వామి ఆలయం గుట్టపై వేసుకున్న భానోతుల శ్రీధర్ (56) మృతి చెందిన ఘటన మంగళవారం సంచలనం రేపింది.ఆలయానికి వచ్చిన భక్తులు ఇచ్చిన సమాచారంతో టూ టౌన్ పోలీస్ స్టేషన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతుని ఆధారాల సహాయంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.



## వనభోజన కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలి

- కందుకూరి వెంకటనారాయణ



**ఖమ్మం ప్రజా జ్యోతి :** డిసెంబర్ మొదటి వారం లో పాలేరు నియోజకవర్గం గల మాదిగలు అందరూ కలిసి మాదిగల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మాదిగల వనభోజనాల కార్యక్రమం నిర్వహించనున్నారు . దీనికి సంభందించిన కరపత్రం ను ఈ రోజు ఖమ్మం రూరల్ మండలం మరియు ఎదులాపురం మున్సిపాలిటీ సభ్యులు కలిసి మారెమ్మ గుడి దగ్గర ఒక ఫంక్షన్ హాల్ లో ఆవిష్కరించడం జరిగింది... గత సంవత్సరం కూసుమంచి మండలం హెడ్ క్వాటర్ లో పాలేరు నియోజకవర్గం లెవల్ లో ఈ వనభోజనాల కార్యక్రమం విజవంతంగా నిర్వహించుకోవడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా నిర్వహించనున్న ఈ వన భోజనాల కార్యక్రమం కొరకు మాదిగ సోదరులు అందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి రావాలని కోరారు.. వనభోజనాల కార్యక్రమం తో పాటు సంస్కృతిక, కాల్చరల్ ప్రోగ్రామ్ కూడా ఉంటాయి అని చెప్పారు..చెరుకుపల్లి భాస్కర్, అశోక్, వెంకటనారాయణ, దాసు, రవి, శేఖర్, గర్జన్, అనిల్,రాంబాబు, వెంకటేశ్వర్లు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్ష కార్యదర్శులుగా కంచర్ల శ్రీనివాసరావు నంద్రు వెంకటేశ్వర రావు






**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** ఎర్రుపాలెంలో జరిగిన మండల మహాసభలో నూతన కమిటీ ని మధిర మండల యుటిఎఫ్ అధ్యక్షులు బండారు నాగరాజు ప్రధాన కార్యదర్శి ఈ .వీరయ్య ఎన్నికల అధికార పర్యవేక్షణలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన మండల ఆఫీస్ బేరర్స్ అధ్యక్షులు – కంచర్ల శ్రీనివాస రావు ప్రధాన కార్యదర్శి – నంద్రు వెంకటేశ్వరరావుఉపాధ్యక్షులు నీ లం సైదా రావు టి రత్నమ్మ కోశాధికారి టి వెంకట కృష్ణ కార్యదర్శులు సిహెచ్ శివ పార్వతి టి అనిత రెడ్డి ఆర్ భరత్ ఎం సుధాకర్ రావు కే జీవన్ బాబు నంద్రు పుల్లారావు ఆడిటర్ ఎస్ కే యాకూబ్ ప్రత్యేక ఆహ్వానితులు టి ధనలక్ష్మి కే కృష్ణవేణి Sk కాజా మొయిద్దీన్ ఎం రాజేశ్వరి ఎన్నుకోబడినారు నూతన కమిటీని యూటిఎఫ్ సీనియర్ నాయకులు అనుమోలు కోటేశ్వరరావు ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి మాజీ మండల అధ్యక్షులు బొబ్బిళ్ళపాటి రమేష్ బాబు మధుర మండల కార్యదర్శి షేక్ బాజీ ఖాన్ కోశాధికారి షేక్ రఫీ గోపీ చంద్ చెన్నయ్య నూతన కమిటీ బాధ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



**ముదిగొండ నవంబర్ 18 (ప్రజా జ్యోతి) :** బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు పత్తి కొనుగోలు సిసిఐ ఖరీదు చేయనందున దీనిపై ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ ధర్నాకు జిల్లా అధ్యక్షులు తాత మధు మధిర ఇంచార్జ్ మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ,మాజీ ఎమ్మెల్యే పాలేరు కందాల ఉపేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు గాయత్రి రవి, మాజీ శాసనసభ్యులు సత్తుపల్లి వెంకట వీరయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జెసి కృష్ణ, మాజీ ఎంపీపీ స్వామిని హరి ప్రసాద్,మండల కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బక్క మల్లయ్య, మాజీ సర్పంచ్ కోటి అనంత రాములు, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకుపల్లి బిక్షం, గురుమూర్తి, నాగార్జున, శంకర్, కోటేష్ యాదవ్, వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కే లాల్ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# కోలాహలంగా నాయి బ్రాహ్మణుల వనసమారాధన

- మామిడితోటలో చిన్నారులు,మహిళలలు, యువత ఆట పాటలతో రోజంతా ఉల్లాసం, ఉత్సాహం
- 5 వేల మందితో నాయి బ్రాహ్మణుల ఐక్యత వర్ధిల్లింది
- విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో ఈ ఐక్యతను చాటాలి
- రిటైర్డ్ డీజీపీ పూర్ణ చందర్ రావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** నాయి బ్రాహ్మణుల వనసమారాధన కోలాహలంగా జరిగింది. ఖమ్మం నగరంలోని చెరుకూరి వారి మామిడితోటలో 'ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక' ఆధ్వర్యంలో మంగళవారం నాయి బ్రాహ్మణులు వనసమారాధన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నాయి బ్రాహ్మణ వనసమారాధన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రిటైర్డ్ డిజిపి పూర్ణ చందర్ రావు, రిటైర్డ్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ దుగ్యాలా అశోక్, బీసీ జేఏసీ నాయకులు దేవరకొండ సైదులు,ఆలిండియా బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ యూనివర్సిటీ చైర్మన్ గౌడ కిరణ్ కుమార్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్ లు పాల్గొని ప్రసంగించారు. ఈ వేడుకలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నలుమూలల నుండి నాయి బ్రాహ్మణులు 5 వేల మందికి పైగా రావడం ఐకమత్యానికి నిదర్శనమన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులందరూ ఒక కుటుంబంగా ఒకే వైదికపైకి తీసుకురావడం గొప్ప అనుభూతి నిచ్చిందన్నారు. ఇది భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. పిల్లలు,మహిళలు,యువత పాటలు, ఆటలు, కేరింతలతో సరదాగా గడిపే ఈ మధుర క్షణాలు తమ తరాల వారసులకు శాశ్వతంగా గుర్తుండాలన్నారు.ముఖ్యంగా నాయి బ్రాహ్మణులు విద్య,ఉద్యోగ,ఉపాధి, రాజకీయ, సేవా రంగాల్లో ఐకమత్యంతో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.అనాదిగా కులవృత్తితో సమాజ సేవా కార్యక్రమాల్లో ఉంటున్నప్పటికీ అవకాశం ఉన్నంత వరకు రాజకీయ నాయకులుగా,పాలకులుగా ఎదిగినప్పుడే నాయి బ్రాహ్మణ సమాజం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ వనసమారాధనలో ఉద్యోగస్థులు,రిటైర్డ్ ఉద్యోగులు,వ్యాపారస్థులు,వృత్తి దారులు, చిన్నా పెద్దా తారతమ్యం లేకండా ఆడిపాడారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులు కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేసినందుకు సంతోషంగా ఉందని,ఆధ్యాత్మిక త , ఆ హ్లాద ం, ఐ క్యమ త్యంగా ఉండటం వలన ఈ కార్యక్రమం విజయవంతం అయిందన్నారు. ఈ సంవత్సరం మొదలుకొని ప్రతి సంవత్సరం జరిగే వనమహోత్సవాలు నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి వేదికవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీశ్, సంఘం జిల్లా అధ్యక్షులు నంద్యాల నర్సింహారావు, జిల్లా సెక్రటరీ రావులపాటి శ్రీనివాసరావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొలిపాక బాబురావు,కుదురుపాటి వెంకటేశ్వర రావు,దుర్గయ్య,చాగంటిపాటి వాసు, సూత్రపు రాంబాబు,రాచమళ్ళ అభి, గుండ్లపల్లి శ్రీనివాస్, నగర ప్రధాన కార్యదర్శి సురభి సైదులు,నగర గౌరవ అధ్యక్షులు నంద్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** ఎర్రుపాలెం సబ్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మధిర ఏ ఎం సీ చైర్మన్ బండారు నరసింహారావు మంగళవారం సందర్శించారు.రైతులు అందుబాటులో లేకున్నా ఓటిపీ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేయాలని డీఎం మార్కెటింగ్ ను కోరారు.రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా గన్ని బ్యాగ్స్ ఇచ్చి వెంటనే కాటలు వేసి కొనుగోళ్ళు వేగవంతం చేయాలని ఆయన సూచించారు. ఏ ఈఓ బాలకృష్ణ, సొసైటీ చైర్మన్ మూల్పూరి శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, షేక్ ఇస్మాయిల్ ,గుడేటి బాబూరావు, కంచర్ల వెంకట నర్సయ్య, యరమల శ్రీనివాస్ రెడ్డి, జంగా శేసిరెడ్డి ,మొగిలి అప్పారావు, బుర్ర వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహా పడిపూజ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకుడు భూక్య సురేష్ నాయక్

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలంలో మహా పడిపూజ కార్యక్రమం, హోమగుండం కార్యక్రమాని మంగళవారం అయ్యప్ప స్వాములు ఘనంగా నిర్వహించారు. గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో స్వామివారికి పూజలు చేస్తూ పడిపూజ కార్యక్రమాన్ని, హోమగుండ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.... ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పి చారి, వెంపటి వెంకన్న, బెల్లంకొండ కిరణ్, భద్రచారి తదితరులు పాల్గొన్నారు.



## పటిష్ట నిఘా ఉండాలి

- జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్
- ధాన్య కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు కలుగొద్దు
- చెక్ పోస్ట్, ధాన్య కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా పౌరసరఫరాల అధికారి




**ముదిగొండ నవంబర్ 18(ప్రజా జ్యోతి ):** సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద నిఘా పటిష్టంగా చేపట్టాలని, ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం జిల్లాలోకి రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పౌరసరఫరాల అధికారి, ముదిగొండ మండలం వల్లభి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్, ధాన్య కొనుగోలు కేంద్రాల తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ, మద్దతు ధరతో పాటు, సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తున్నందున, ఇతర రాష్ట్రాల నుండి సన్న ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ధాన్య రవాణాకు సంబంధించి పత్రాలు తనిఖీ చేయాలని, అక్రమ రవాణా అయితే కేసులు నమోదు చేసి, వాహనాలు సీజ్ చేయాలని అన్నారు. చెక్ పోస్ట్ నిర్వహణ రిజిస్టర్లు పరిశీలించారు.అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.వల్లభి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసి, ఇంతవరకు ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది, ఎంతమేర సంబంధిత మిల్లులకు రవాణా చేసింది, ఎంత మేర నమోదులు చేసింది పరిశీలించారు.రైతులకు కనీస మౌళిక సదుపాయాల కల్పన చేయాలని,కొన్న ధాన్యాన్ని వెంట వెంటనే ట్యాగ్ చెందిన మిల్లులకు రవాణా చేయాలని అన్నారు. రైతులకు ధాన్యం డబ్బులు అందేలా సంబంధిత నమోదులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి అన్నారు.ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ డిటి విజయ్ బాబు,అధికారులు, తదితరులు ఉన్నారు.

# అండర్ 17 ఇయర్స్ కోకో పోటీల విజేతలు





**కల్లూరు నవంబర్ 18 ప్రజా జ్యోతి** కల్లూరు పట్టణం ప్రభుత్వ కళాశాలలో ఎస్ జి ఎఫ్ పాఠశాలల క్రీడల ఖమ్మం జిల్లా సమాఖ్య అండర్ 17 ఇయర్స్ కోకో పోటీలలో ఈరోజు విజయవంతంగా నిర్వహించడం జరిగింది. 22 మండలాల నుంచి 264 మంది క్రీడాకారులు వందమంది వ్యాయామ ఉపాధ్యాయులు 20మంది న్యాయ నిర్ణేతలు పాల్గొని టోర్నమెంట్ విజయవంతం చేయటం జరిగినది. ఖో ఖో పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ దేవి కల్లూరు క్రీడల కన్వీనర్ పత్తిపాటి నివేదిత మండల విద్యాశాఖ అధికారిని అలాగే బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు పాల్గొని బహుమతులు అందించడం జరిగినది. ప్రథమ . ద్వితీయ. తృతీయ స్థానాలను సాధించిన క్రీడాకారులకు 1.మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్న మధిర జట్టు, 2. ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న ఎర్రుపాలెం జట్టు, 3. తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్న చింతకాని జట్టు, ఈ మూడు టీములు కూడాను ట్రోపీస్ మరియు మెడల్స్ అందజేసిన దూదిపాళ్ల యోజిత జ్ఞాపకార్థం గా పిల్లలకే మెడల్స్ ట్రోఫీలు అందించడం. పాఠశాలల క్రీడల కార్యదర్శి యాసా రామారావు, అలాగే టోర్నమెంట్ నిర్వహణ కార్యదర్శులు బోడా. భీమా పసుపులేటి. వీరరాఘవయ్య. వ్యాయామ ఉపాధ్యాయులు వ్యాయామదర్శకులు యొక్క తోడ్పాటును అందించి టోర్నమెంట్ విజయవంతం చేయడం జరిగినది. సత్తుపల్లి డివిజన్ వ్యాయామ ఉపాధ్యాయుల సహాయ సహకారం ఖమ్మం జిల్లా నందు ఉన్నటువంటి వ్యాయామ ఉపాధ్యాయులు వ్యాయామదర్శకులు కోకో అసోసియేషన్ సభ్యులు అందరూ కూడాను పాల్గొని క్రీడలను విజయవంతం చేయడం జరిగినది. ఈ రోజు క్రీడాకారులకు 400 మందికి ఉచిత భోజన వసతిని కూడా ఏర్పాటు చేయడం జరిగినది గ్రామం పెద్దలు క్రీడాకారుల యొక్క సహాయ సహకారాలు అందించి సీనియర్ క్రీడాకారులు స్టేడియం కోర్సెస్ తోడ్పాటును అందించారు.

## పి ఆర్సి నివేదిక వెంటనే విడుదల చేసి, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను తక్షణమే ప్రకటించాలి

- **టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు**




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** సుదీర్ఘకాలం పాటు విశిష్టమైన సేవలందించి రిటైర్ అవుతున్న ఉపాధ్యాయులు దాచుకున్న నగదు చెల్లింపులో రాష్ట్రప్రభుత్వం తీవ్ర అలసత్యం వహిస్తున్నదని ఇది సరికాదని తక్షణమే అప్పు చేసైనా ఉద్యోగ ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ భవనం, ఎర్రుపాలెం లో సంఘ మండల అధ్యక్షులు జిల్లా కార్యదర్శి అనుమాలు కోటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మరియు జిల్లా కార్యదర్శి ఫేక్ నాగూర్ వలి లు మాట్లాడుతూ ఈనెల 30న కల్లూరు లో జరగనున్న జిల్లా విస్తృత కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. కేంద్రం రెండేళ్ల పాటు ఆలస్యంగా ఏర్పాటుచేసిన 8 వ వేతన సంఘం నియామకంలోని నిబంధనలు పిఆర్సి, డిఏ పెంపుదల వర్తించకపోవడం పెన్షనర్ల పాలిట శాపంగా మారాయి అన్నారు. ఈ సందర్భంగా ఐటీ స్లాబులు సవరించాలని, టెట్ సమస్య పరిష్కారానికి విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 23 సవరింపే మార్గం అని అందుకే కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఉన్నతాధికారులు అసంబద్ధమైన రేషనలైజేషన్ వర్క్ ఎడ్జస్ట్మెంట్ జీవోలు, రివ్యూ మీటింగ్ లతో తరచుగా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురిచేయటం జరుగుతున్నదని అన్నారు. విద్యారంగా అభివృద్ధి పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ఉపాధ్యాయుల పాలిట ఈ రకమైన వైఖరి సరికాదన్నారు. మండల మహాసభకు ముందు ఎస్ టి ఎఫ్ ఐ జెండాను సీనియర్ నాయకులు నీలం అజయ్ కుమార్ యుటిఎఫ్ జెండాను గండూరి శ్రీనివాసరావు ఎగురవేశారు మండల మహాసభలో ఎర్రుపాలెం మండల ప్రధాన కార్యదర్శి నంద్రు వెంకటేశ్వర రావు సంవత్సర కాలం పాటు సంఘ యొక్క కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు అనంతరం కార్యదర్శి నివేదికపై చర్చ జరిగింది ఈ చర్చలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు మరియు మధిర మండల ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల వినియోగం అత్యంత ప్రమాదకరం

- **డిఎం అండ్ హెచ్ ఓ డా డి రామారావు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు ఆధ్వర్యంలో కార్యాలయంలోని సిబ్బందితో కలిసి మత్తు పదార్థాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం నశా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిగారు మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగం సమాజాన్ని లోపల నుంచి దెబ్బతీసే ప్రమాదకరపు వ్యసనమని పేర్కొన్నారు.ముఖ్యంగా 15 నుండి 25 సంవత్సరాల మధ్య వయస్సు గల యువత ఎక్కువగా ఈ వ్యసనానికి గురవుతుండటం అత్యంత ఆందోళనకరమని అన్నారు. మత్తు పదార్థాల ప్రభావం వల్ల చదువులో వెనుకబాటు, కుటుంబ కలహాలు,ఆరోగ్య సమస్యలు, వ్యక్తిత్వ మార్పులు, ఉద్యోగావకాశాలు కోల్పోవడం వంటి నష్టాలు ఏర్పడి యువజీవితాన్ని పూర్తిగా దెబ్బతీస్తున్నాయని పేర్కొన్నారు.సమాజంలో కూడా అనేక దుష్ప్రభావాలు కనిపిస్తున్నాయని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వివరించారు. నేరాల పెరుగుదల, హింసాత్మక ప్రవర్తన, ఆర్థిక నష్టం, కుటుంబ సంబంధాల దూరం కావడం, గ్రామ స్థాయి లోపల శాంతి–భద్రతలు భంగం చెందడం వంటి సమస్యలు మత్తు పదార్థాల దుర్వినియోగం వల్లే ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. మత్తు పదార్థాల వ్యసనం నుండి బయటపడటం ఎందుకు కష్టమో కూడా వివరించారు. శరీరం అలవాటు పడటం, విడిచే సమయంలో వచ్చే తీవ్రమైన శారీరక–మానసిక లక్షణాలు,ఒత్తిడి,నిరాశ,ఒంటరితనం,అలాగే చెడు స్నేహితుల ప్రభావం వంటి కారణాలు వ్యక్తిని తిరిగి అదే వ్యసనంలోకి నెడుతున్నాయని చెప్పారు. డ్రగ్ దుర్వినియోగాన్ని నివారించడానికి కుటుంబ సభ్యులు, ఆరోగ్య సిబ్బంది,సమాజం మొత్తం కలిసి పనిచేయాలి. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు, మార్గదర్శక సమావేశాలు, యువతకు సరైన దిశానిర్దేశం ఇవ్వడం అత్యంత అవసరమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పిలుపునిచ్చారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమములో సుబ్రహ్మణ్యం డి.ఇ.ఎం.ఓ. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్.మోతీయ, జిల్లా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మందడి నర్సాయిగూడెంలో కూరగాయల సంత ప్రారంభం



**పాలేరు ఆర్.సి నవంబర్18 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలం మంగళి తండా గ్రామపంచాయతీ పరిధిలోని మందడినర్సాయిగూడెంలో కూరగాయల సంతను ఏర్పాటు చేశారు. మంగళవారం సీడీసీ చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి, గ్రామస్థులు సంతను ప్రారంభించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రానికి కొంత దూరప్రాంతాలకు వారాంతపు సంత లేకపోవడంతో ప్రజలు కూరగాయలు, నిత్యావసరాలకు వెళ్ళేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల కోరిక మేరకు మంగళవారం రోజున వారంతపు సంతను ప్రారంభించామని తెలిపారు.

## డ్రగ్స్ నిరోదానికి యువత సంకల్పం తీసుకోవాలి





**మధిర ప్రజా జ్యోతి :** నష ముక్త్ భారత్ అభియాన్ ను ఏర్పడి ఐదు సంవత్సరాలు అయినా సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మధిర నందు మహిళ శిశు సంక్షమశాఖ మధిర వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ సాంబయ్య మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి అటువంటి వ్యక్తులు తారసపడితే వారిని మంచి మార్గంలో నడిపించటానికి ప్రయత్నం చేయాలనీ కోరారు మరొక అతిథి కళాశాల అభివృద్ధి కమిటీ మెంబర్ మాధవరపు నాగేశ్వరరావు రిటైర్డ్ ఎంపీడీఓ మాట్లాడుతూ మత్తు పదార్థాల వలన సామజికంగా ఆర్థికంగా ఆరోగ్య పరంగా నష్టం జరుగుతున్నదని తెలిపారు ఐసీడీస్ సిడిపిఓ గుడపాటి కృష్ణశ్రీ మాట్లాడుతూ యువత దేశానికి చాలా అవసరం అని కావున చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత చదువులు కొనసాగాలని కోరారు షేర్ సేవా సంస్థ కౌన్సిలర్ హనుమంతరావు మాట్లాడుతూ డ్రగ్స్ అలవాటు పడిన వారిని గుర్తించే లక్షణాలను గురించి తెలిపారు అనంతరం విద్యారులచే ప్రతిజ్ఞ చేసారు. ఎర్రుపాలెం మండల అంగన్వాడి సూపర్వైజర్ తోట సరిత సుజాత కుమారి నాగ సత్యవతి అధ్యాపకులు మరియు విద్యార్థులు షేర్ సిబ్బంది పాల్గొన్నారు.

## జీతాలు మహాప్రభో

- **వేతనా బకాయిలు వెంటనే విడుదల చేయాలి**
- **హెచ్ వన్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ సందీప్**



**మధిర ప్రజా జ్యోతి :** రాష్ట్రవ్యాప్తంగా వైద్య మరియు ఆరోగ్య శాఖలో నేషనల్ హెల్త్ మిషన్, కాంట్రాక్ట్, అవుట్సోర్సింగ్, పల్లె దావాఖానా, బస్తిదావఖానా, కాంటినెన్సీ తదితర విభాగాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు గత మూడు నెలలుగా జీతాలు విడుదల కాకపోవడంతో మానసిక ఆందోళనకు గురి అవుతు ప్రాణాల మీదకి తెచ్చుకుంటున్నారు.ఉద్యోగులు సరైన సమయానికి జీతాలు అందక ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక అనేకమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. చాలీచాలని వేతనాలతో జీవితాలని వెల్లదీస్తున్న ఉద్యోగులకు వేతనాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ తాళిపుస్తలు తాకట్టుపెట్టి అప్పులు చేయవలసిన పరిస్థితి ఏర్పడింది, బ్యాంకు లోన్స్ చెల్లించకపోవడంతో చెక్ బౌన్స్ మరియు సిబిల్ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఇంటిగ్రేటెడ్ ఫండింగ్ మేనేజ్మెంట్ సిస్టం సాంకేతికంగా త్వరితగతిన అభివృద్ధి పరిచి జీవో 1195 ప్రకారం ఉద్యోగులకు జీతాలు చెల్లించాలనితెలంగాణ వైద్య మరియు ప్రజా ఆరోగ్య ఉద్యోగుల సంఘం హెచ్ 1 ఐఎన్టియుసి పక్షాన ఖమ్మం జిల్లా కార్యదర